www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
బుధవారం, జూలై 02, 2025
సంపుటి : 2 | సంచిక : 57 పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్







## సిగాచి పరిశ్రమలో 45కు చేరిన
# మృతుల సంఖ్య



- క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమం
- కొనసాగుతున్న సహాయక చర్యలు

**పటాన్‌చెరు,జూలై1 :** సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి ఫార్మాస్యూటికల్ కంపెనీలో జరిగిన భారీ పేలుడు ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతున్నది. రియాక్టర్ పేలుడుతో ఇప్పటివరకు 45 మంది మరణించారు. వివిధ దవాఖానల్లో మరో 31 మంది చికిత్స పొందుతున్నారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే మరణించినవారిలో ఎక్కువ మంది తమిళనాడు, బీహార్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందినవారే ఉన్నారు.

మిగతా 2లో...

## పాశమైలారం ఘటనపై
# సీఎం సీరియస్

- ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలుసుకోండి
- ఇకముందు ఇలా జరక్కుండా చర్యలు తీసుకోండి
- గతం ఇలా జరిగిందా అన్నది ఆరా తీయండి
- ప్రమాదస్థలిని పరిశీలించి....అధికారులతో సీఎం సమీక్ష



**విశ్వంభర, హైదరాబాద్:** పాశమైలారం ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి ఆరా తీసారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించాలని, గతంలో ఇలాగా ఎప్పుడైనా జరిగిందా అన్నది తెలుసుకోవా లన్నారు. ప్రమాద స్థలిని సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంఉదయం అధికారులు, మంత్రులతో కలసి పరిశీలించారు. అనంతరం పరిశ్రమలశాఖ అధికా రులు, మంత్రులతో సమీక్షించారు. ప్రమాదం

మిగతా 2లో...

## 'బుద్ధవనం' ప్రత్యేక అధికారిగా
# మల్లేపల్లి లక్ష్మయ్య

- ప్రభుత్వ జీవో జారీ



**విశ్వంభర, నాగార్జునసాగర్:** నాగార్జునసాగర్ సమీపంలోని బుద్ధవనం ప్రాజెక్టు ప్రత్యేక అధికారిగా ప్రముఖ పాత్రికేయుడు, సామాజికవేత్త మల్లేపల్లి లక్ష్మయ్య

మిగతా 2లో...

## కృష్ణా నదిపై
# హై లెవెల్ బ్రిడ్జి..

- జీవో నెంబర్ 292 విడుదల
- ఈ బ్రిడ్జితో జూరాల ప్రాజెక్టు కలిగే ప్రమాదం నివారించే అవకాశం
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హర్షం



వివరాలు 2లో



## తెలంగాణ జలాల విషయంలో
# రాజీపడేది లేదు

- కేసీఆర్, హరీశ్‌రావు నీటి హక్కుల విషయంలో రాష్ట్రానికి నష్టం చేశారు
- 811 టీఎంసీల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలన్నారు
- 68 శాతం జలాలు ఏపీకి కేటాయిస్తే అభ్యంతరం లేదని 2015లో సంతకం చేశారు
- కేసీఆర్, హరీశ్‌రావు సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయి
- ఉమ్మడి ఏపీలో ప్రారంభించిన ప్రాజెక్టులను పదేళ్లపాటు పట్టించుకోలేదు
- సీఎం రేవంత్‌రెడ్డి
- 'గోదావరి-బనకచర్ల'పై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి చెందిన నీటిహక్కులు కాపాడటంలో రాజకీయంగా, సాంకేతికంగా,

మిగతా 2లో...

## కూరగాయల సాగును
# ప్రోత్సహించాలి

- చాలా మందకొడిగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ పురోగతి
- నర్సరీలలో ఎట్టి పరిస్థితులలో కూడా కల్లింగ్ మొక్కలు ఉండకూడదు
- రైతులకు ఆరోగ్యకరమైన, మంచి మొక్కలను అందించాలి
- డిసెంబర్ నెలాఖరు నాటికి సాగు లక్ష్యాన్ని పూర్తి చేయాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** కూరగాయలు ఇతర రాష్ట్రాల నుండి వస్తున్నాయని, రాష్ట్రానికి అవసరమైన కూరగాయల ఉత్పత్తిని మన రాష్ట్రంలోనే పండించే విధంగా రైతులను ప్రోత్సహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సూచించారు. అందుకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసి, డిప్యూటి డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్ స్థాయి అధికారులకు జిల్లాలు కేటాయించి, జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమన్వయం

మిగతా 2లో...

## గురుకుల విద్యార్థులకు
# హెల్త్‌కార్డులు

- ఏదైనా అనారోగ్యం ఏర్పడితే ఆన్లైన్ ద్వారా ఉచితంగా వైద్య సేవలు
- సంక్షేమ హాస్టల్లో, గురుకులాల్లో మెనూ బ్యానర్లు ఏర్పాట్లు చేయాలి
- అన్ని వసతి గృహాల్లో దోమ తెరలు ఏర్పాటు చేయాలి
- రెసిడెన్షియల్ పాఠశాలల భవనాలపైన సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయాలి



**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

విశ్వంభర, తెలంగాణ బ్యూరో : సంక్షేమ హాస్టళ్ల, గురుకులాల్లో ఉన్న విద్యార్థులందరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డులు రూపొందించాలని డిప్యూటీ సీఎం సూచించారు. జిల్లా కలెక్టర్లు, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ అధికారులను సమన్వయం చేసుకొని హెల్త్ కార్డు లు రూపొందించే కార్యక్రమం వేగవంతంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. విద్యార్థులకు ఏదైనా అనారోగ్యం ఏర్పడితే ఆన్లైన్ ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు కార్పొరేట్ ఆసుపత్రులు సంసిద్ధంగా ఉన్నాయని వారి సేవలను వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. మంగళవారం ప్రజాభవన్?లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి

మిగతా 2లో...

## తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యం దిశగా కార్యాచరణ

- సీఎస్ కె.రామకృష్ణారావు



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యం దిశగా ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేసేందుకు విభాగాల వారీగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం డా.బి.ఆర్.అంబేద్కర్

మిగతా 2లో...

## ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు బీవీ పట్టాభిరామ్ కన్నుమూత

- ఇంద్రజాలికుడు, మానసిక వైద్యుడిగా ప్రసిద్ధి
- హిప్నాటిజాన్ని ప్రచారంలోకి తీసుకొచ్చి.. ప్రజలను జాగృతం చేసే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించిన నిపుణుడు
- పట్టాభిరామ్ మృతికి చంద్రబాబు, బండి సంజయ్, పవన్, లోకేశ్ సంతాపం..



వివరాలు 2లో

## ప్రతి దరఖాస్తును సమగ్రంగా
# పరిశీలించాలి

- అర్హమైన అన్నింటిని పరిష్కరించాలి
- తిరస్కరణకుగురైన కారణాలను లిఖితపూర్వంగా అందించాలి
- భూభారతి పోర్టల్లో దరఖాస్తుల నమోదు ప్రక్రియ పూర్తి
- 594 మండలాల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించాం
- 8,27,230 దరఖాస్తులు వచ్చాయి..7,98,528 దరఖాస్తులను పోర్టల్‌లో నమోదు చేశాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






వివరాలు 2లో

## రూ.లక్ష కోట్లతో
# ఆర్‌డీఐ స్కీమ్

- జాతీయ క్రీడా విధానం -2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకానికి పచ్చజెండా
- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలివే!



**విశ్వంభర, ఢిల్లీ:** కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా పరిశోధన-అభివృద్ధి- ఆవిష్కరణ పథకానికి ఆమోదం తెలిపింది. ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు పచ్చజెండా ఊపింది. ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తక్కువ వడ్డీ రేటు లేదా వడ్డీరహిత దీర్ఘకాలిక ఫైనాన్సింగ్ లేదా రీఫైనాన్సింగ్ అందించడమే ఈ పథకం లక్ష్యమని కేంద్రం పేర్కొంది. ప్రైవేట్ రంగం నిధుల

మిగతా 2లో...

## తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా
# రామచందర్ రావు

- ఒక్కడే నామినేషన్ వేయడంతో ఎన్నిక ఏకగ్రీవం
- ప్రకటించిన అధ్యక్ష ఎన్నికల ఇంచార్జ్, కేంద్ర మంత్రి శోభా కరండ్లాజే

**విశ్వంభర, హైదరాబాద్:** చాలా కాలంగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడి ఎన్నికపై ఉన్న సస్పెన్షన్‌కు తెరపడింది. టీ బీజేపీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు అధ్యక్ష ఎన్నికల ఇంచార్జ్, కేంద్ర మంత్రి శోభా కరండ్లాజే మంగళవారం ప్రకటించారు. సోమవారం అనూహ్య పరిణామాల మధ్య జాతీయ నాయకత్వం ఆదేశాల మేరకు రామచందర్‌రావు అధ్యక్ష పదవికి రెండు సెట్ల నామినేషన్లు వేశారు. అలాగే అప్పటి వరకు పోటీలో ఉన్న ఎంపీ ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, బండి సంజయ్‌లు నామినేషన్ వేయలేదు. అయితే ఎమ్మెల్యే

మిగతా 2లో...

